

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | బుధవారం | 1 నవంబర్ 2023 | www.navatelangana.com

పాలమూరు కాంగ్రెస్‌కి అడ్డా

- నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ ,కాంగ్రెస్ కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జుపల్లి కృష్ణారావు



నవతెలంగాణ - కొల్లాపూర్

పాలమూరు కాంగ్రెస్ కి అడ్డా అని టి పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ జిల్లా కేంద్రంలోని పెంట్లవల్లి రోడ్డులో పాలమూరు ప్రజా భేరి సభ నిర్వహించారు.ఈ సభకు రాహుల్ గాంధీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ అంటే పేదల పాలిట బడుగు బలహీన వర్గాల మైనార్టీల గిరిజనుల దళితుల ఆదివాసీల ఆర్థిక స్వాతంత్రం ఇచ్చిన మహనీయురాలు కొని యాడారు 60 సంవత్సరాల ఆకాంక్ష అయిన వందలాది బిడ్డల ఆత్మ బలిదానాల తో 2014లో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ఇచ్చిన మాటను కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ తెచ్చింది నేనని చెప్పుకుంటున్నారని అలా అని రెండుసార్లు అవకాశం ఇస్తే లక్ష కోట్ల రూపాయలు సంపాదించారని 10 వేల ఎక రాలు ఆక్రమించుకున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చేందుకు నాలుగు కోట్ల ప్రజల మీద ఉందన్నారు కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ 119 స్థానాలకు టికెట్లు అందించే బాధ్యత నాపై ఉంచారని తమ బిడ్డగా కొల్లాపూర్ జిల్లా వాసిగా 14 నియోజకవర్గాల ఎమ్మెల్యేలను గెలిపించే బాధ్యత మనపై ఉందన్నారు తెలంగాణ రాష్ట్రంలో పాలమూరు రంగారెడ్డి తో పాటు మిగతా ప్రాజెక్టులు మొత్తం అసంపూర్తిగా ఉన్నాయని నేటి వరకు పూర్తి కాలేదన్నారు పాలమూరులో నేటికీ వలసలు కొనసాగుతున్న అన్నారు జిల్లాను పసిడి పంటల జిల్లాగా అన్నం పెట్టే జిల్లాగా కావాలంటే మన వాసి కీలకమైన పదవిలో ఉండాలని మీరు ఆశీర్వదించాలని ఆయన కోరారు.అనంతరం నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ, కాంగ్రెస్ కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జుపల్లి కృష్ణారావు మాట్లాడారు. కన్యాకుమారి నుండి కాశి వరకు దేశం లోని జాతీయ భావాన్ని పెంపొందించేందుకు సమైక్యతను పెంపొందించేందుకు భారత్ జోడోయాత్రను రాహుల్ గాంధీ పాదయాత్ర చేయడం కాంగ్రెస్ గర్వించదగ్గ విషయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ఇచ్చిన మాటను కట్టుబడి తెలంగాణ ఇచ్చిన పార్టీని వారు అన్నారు. సీఎం కేసీఆర్ 2014లో మేనిఫెస్టో లో ఉన్న ఇస్తామన్న పథకాలను నిరుద్యోగ భృతి రుణమాఫీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉద్యోగలు ఏమయ్యాయి అని వాయిన ప్రశ్నించారు బీఆర్ఎస్ పార్టీ దేశానికి ఆదర్శం కాదని అవినీతిలో ఆదర్శం అనరు తెలంగాణ రాష్ట్రం అప్పులకపిలో నెట్టారని తెలిపారు. కేసీఆర్ రాష్ట్రంలో టెండర్ ప్రక్రియలో లక్ష 80 వేల కోట్ల అవినీతి పాల్పడిందని ఆరోపించారుకాంగ్రెస్ హయాంలోనే పాలమూరు జిల్లాలో భీమా కోయల్ సాగర్, కెఎల్ఐ ప్రాజెక్టుల నిర్మించి ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ అధికారంలో ఉండే నైతిక విలువలు కోల్పోయారని అలాంటివారు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు.బీఆర్ఎస్ పార్టీ ,బీజేపీ పార్టీ రెండు ఒకటేనని అన్నారు.కేసీఆర్ ప్రజలను కొనేందుకు సిద్ధమయ్యారని గుర్తుచేశారు. ప్రజలు డబ్బులకు లొంగకుండా ప్రలోభాలకు లోను కాకుండా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని వారు కొరారు.







ప్రిసైడింగ్ ఆఫీసర్లదే కీలకపాత్ర : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్ లదే కీలక పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఉదయం నుండి వనపర్తి పట్టణంలోనీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పి. ఒ లకు, ఎ.పి. ఓ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమమం నిర్వహించగా కలెక్టర్, అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడానికి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం ఎంతో అవసరమని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరగాలంటే పోలింగ్ రోజున ప్రిసైడింగ్ ఆఫీసర్ అన్ని నిబంధనలు తెలుసుకొని వాటిని పక్కగా అమలు చేయాల్సి ఉంటుందన్నారు. తనపై తనకు ఒక గట్టి నమ్మకం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలి అనే సంకల్పంతో పనిచేయాల్సి ఉంటుందని ఉద్బోధించారు. చిన్న తప్పు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. అందుకే ఎన్నికల నియమావళి బాగా ఆకళింపు చేసుకోవాలని, అర్థం కాకున్నా అణువంత అనుమానం ఉన్న శిక్షణ ద్వారా నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉదయం నుండి బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 800 మంది ,మధ్యాహ్నం 800 మంది పి.ఒ., ఎ.పి. ఒ లకు మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

'ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ని గెలిపించాలి '



నవతెలంగాణ- మహమ్మదాబాద్

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పరిగి నియోజకవర్గం అభ్యర్థి టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని గాదిర్యాల్, బొట్ల గడ్డ తండా, అందాల గడ్డ తండా, చికర్ల బండ తాండ, గువ్వని కుంట తండా గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన జరుగుతుందని తెలిపారు. ఈ అవినీతి పాలన పోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రతి మహిళకు నెలకు రూ 2500, గ్యాస్ సిలిండర్ రూ 500 , రైతు భరోసా ప్రతి సంవత్సరం రూ15000, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి200యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు రూ 5లక్షలు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలో అమలు చేస్తామని అన్నారు...అంతకుముందు గాదిర్యాల్ గ్రామంలో బిఆర్ఎస్,బిజెపి పార్టీల నుంచి రామ్ మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేఎం నారాయణ,డిసిసి ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు, మాజీ ఎంపీపీ శాంతిరగ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మచారం రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు ఈ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి దుర్మార్గమైన చర్య : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా క్షేత్రంలో బీఆర్ ఎస్ ను ఎదుర్కోలేకనే భౌతిక దాడులు చేస్తున్నారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. హత్యా రాజకీయాలు సమాజానికి మంచిది కాదు.ప్రజలను ఒప్పించి.. మెప్పించి ఓట్లు అడుక్కోవాలి.దాడులు చేసి భయోత్పతం సృష్టించుకోవాలను కోవడం ఎవరూ క్షమించరు.తెలంగాణ లో ఎలాంటి సంస్కృతి ఎన్నడూ లేదు.రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే దాడి జరిగింది. ఘటన జరిగి 24 గంటలు గడిచిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఎవరూ ఖండించలేదు.కాంగ్రెస్ అధిష్టానం ఘటనపై వెంటనే స్పందించాలి.ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో నెత్తుటి మరకలు పూస్తున్నారు. ప్రజలంతా ప్రభాకర్ రెడ్డి పై దాడి ఘటనను తీవ్రంగా ఖండించాలి.అసెంబ్లీ



ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి -గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి దుర్మార్గమైన చర్య అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎన్నికల ఇంచార్జ్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

c
m
y
k

సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ

- కాంగ్రెస్ ఇచ్చే మూడు గంటలకు కరెంట్ కావాలాన్న
- టిఆర్ఎస్ ఇచ్చే 24 గంటల కరెంటు కావాలన్నా
- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ- హన్వాడ

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంటు కావాలనా కాంగ్రెస్ ఇచ్చే మూడు గంటలకు కావాలనా రైతులు ఆలోచించుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు మంగళవారం మండలంలోని కొత్తపేట వెంకటమ్మకుంట తాండ దాచే క పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వలేదని మండిపడ్డారు మూడు గంటల కరెంటు ఇస్తే రైతులు వ్యవసాయం ఎలా చేసుకుంటారని అన్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు ఏ గ్రామంలో చూసినా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు గ్రామాలలో అద్దంలా మెరిసే రోడ్లు డ్రైనేజీలు కళ్యాణ లక్ష్మి ఆసరా పింఛన్లు రైతు బీమా రైతు బంధు పథకాలే కాకుండా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత కేసిఆర్ ది అని అన్నారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చి ప్రజలను మభ్యపెడతారని అన్నారు వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు గత పాలకులు చేసిన నిర్లక్ష్యంతోనే తెలంగాణ రాష్ట్రం పట్టిందని అన్నారు ఒక్క ఓటు మీరు వేస్తే ఐదేళ్లు మిమ్మల్ని కంటికి రెప్పలా చూసుకుంటానని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు ఈనెల 30 తారీఖున కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు బాలకృష్ణారెడ్డి ప్రజా ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ నాయకులు గౌడ్ కృష్ణయ్య గౌడ్ కొండ లక్ష్మయ్య కొండ బాలయ్య వడ్ల శేఖర్ మాజీ జెడ్పిటిసి నరేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు

'జైపాల్ యాదవ్ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి '

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని సూచించారు. రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలు అవుతుందని ఆయన అన్నారు. కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో టీడీపీ, కాంగ్రెస్ నాయకులు చేరిక

హన్వాడ : రాష్ట్ర మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దాచకపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ టీడీపీ బీజేపీ నాయకులు మంత్రి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాగప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని చూసి పార్టీలో కలుస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం సుమారు 50 మంది పార్టీలో చేరారు.

షాద్‌నగర్ డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు



బాలానగర్ : షాద్ నగర్ నుండి సూరారం వస్తున్న బస్సును ఉడిత్యాల వరకు పొడిగించి నందుకుగాను షాద్‌నగర్ డిపో మేనేజర్ కు ఒడిత్యాల గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలి పారు. షాద్‌నగర్ వయా బాలనగర్ వెళ్తున్న బస్సులకు టోల్గేట్ పడటంతో ప్రయా ణికులకు పది రూపాయలు అదనపు చార్జి అవుతుందన్నారు. ఈ సూరారం బస్సుకు వెళితే కిలోమీటర్ తగ్గుతుంది టికెట్ ధర కూడా తగ్గుతుందని ఆయన తెలిపారు.లక్ష్మారెడ్డి చెరువుతో కాజ్వే వంతెన ఇటీవల ప్రారం భించడంతో ప్రయాణికులు జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డికి షాద్ నగర్ డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ బస్సు రోజుకు మూడుసార్లు వస్తుందని దీని సద్వినియోగం చేసుకోవాలని ఆయా గ్రామస్తులను మల్లేష్ యాదవ్ సూరారం సర్పంచ్ పులమోని నర్సింహులు హర్షం వ్యక్తం చేశారు.

' అనిరుద్ రెడ్డి స్వార్థం లేని మనిషి '

జడ్చర్ల : అనిరుద్ రెడ్డి స్వార్థం లేని మనిషి అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జడ్చర్ల కేంద్రానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.వచ్చే నెలలో జరగబోయే ఎన్నికల్లో అనిరుధ్ రెడ్డిని జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ గారి బస్సుయాత్ర జడ్చర్ల కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా నేడు జడ్చర్ల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గం లోని ఉదండపూర్ రిజర్వాయర్లో నష్టపోయిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు. స్థానికంగా ఉండే వారికి పరిశ్రమలలో ఉద్యోగాలు ఇస్తామన్నారు. అనిరుద్ రెడ్డి ప్రజల మనిషి అన్నారు.అనిరుద్ రెడ్డి స్వార్థం లేని మనిషి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



పేదరిక నిర్మూలన ధ్యేయంగా ఇందిరాగాంధీ కృషి

- కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్, కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా యెన్నం మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రధానిగా తన హయాంలో రాజ భరణాలు రద్దు, బ్యాంకులను జాతీయం చేశారని గుర్తుచేశారు. ఎన్ని అడ్డంకులు ఏర్పడినా ఆమె అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు పోరాడినట్లు తెలిపారు. తన హయాంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించినట్లు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభభాయ్ జయంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి,సీనియర్ నేత చంద్రకుమార్ గౌడ్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,నాయకులు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్‌అలీ, లింగం నాయక్, శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, గులాం జహీర్, బాలస్వామి, రాములుయాదవ్, పీర్ సాదిక్, చంద్రశేఖర్, నాగరాజు , ఖాదర్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూ 104వ ఆవిర్భావ దినోత్సవం



మహబూబ్ నగర్ : ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం సంఘం కార్యాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘం అఖిలభారత ట్రేడ్ యూనియన్ 1920 అక్టోబర్ 31న ఏఐటియుసి పురుడు పోసుకుందని తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర ఉద్యమ నాయకులు జాతీయ నాయకులు లాల లజపతిరావు మొట మొదటి కార్మిక సంఘం అధ్యక్షులుగా మహాసభ బొంబాయిలో జరిగిందన్నారు. ఈ మహాసభలలో దేశభక్తులైన స్వాతంత్ర ఉద్యమ నాయకులు మోతిలాల్ నెహ్రూ జవహర్ జవహర్ నెహ్రూ రాజేంద్రప్రసాద్ సి ఆర్ దాస్ సుభాష్ చంద్రబోస్ మహాసభలకు సందేశాలు పంపించారు కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తున్న ఎస్కే డాంగే ముజఫర్ అహ్మద్ సౌఖత్ ఉస్మాని బియ్యం పవర్ దివాన్ చమన్ లాల్ ఈ మహాసభలో పాల్గొన్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గానికి చైతన్యపరిచి పోరాటంలో ఏఐటీయూసీ అగ్రభాగాన్న నిలిచింది ఏఐటీయూసీ పోరాట ఫలితంగా 1920 నష్టపరివార చట్టం 1936 వేతనాల చెల్లింపు చట్టం 1947 ఐ డి యాక్ట్ చట్టం పారిశ్రామికల వివాదాల చట్టం బ్రిటిష్ కాలంలోనే సాధించుకున్నామన్నారు. స్వాతంత్రానంతరం నిర్వహించిన పోరాట ఫలితముగా కనీస వేతనాల చట్టం 1948లో ఈ ఎస్ ఐ ఫ్యాక్టరీల చట్టం1952 పిఎఫ్ చట్టం 1972 గ్రాడివిటీ చట్టం 1976 లో సమాన పనికి సమాన వేతనం చట్టం నుండి పీఎఫ్ పెన్షన్ 1995 వరకు ఏఐటీయూసీ తమ పోరాటాల ద్వారా సాధించుకున్న రాణి వారన్నారు. 1920 లో సింగరేణి కాలరీస్ కంపెనీ ఏర్పాటు చేసుకుంది1944 లో సింగరేణి బొగ్గు గనుల ప్రభుత్వ పరం అయింది 1939 సంవత్సరంలో నూనె బియ్యం పిండి మరకలు మోటర్ సోడా ఇంజనీరింగ్ అగ్గిపెట్టెలు గ్లూకోజ్ గ్లూకోజ్ ప్లాస్టిక్ ఫ్యాక్టరీలు లాంటి పరిశ్రమలు897 పరిశ్రమలు ఏర్పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు నరసింహ ఆనందు శివన్న సునీల్ కుమార్ విల్సన్ ప్రకాశం వీరేందర్ కుమార్ పెంటయ్య చారి పెంటయ్య దేవనందం కృష్ణయ్య రాము సురేందర్ శ్రామిక మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి చిన్నమ్మ పార్వతమ్మ లక్ష్మమ్మ మల్లేశ్వరి పద్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

•ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

మల్దకల్ : గద్వాల అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కోరారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మండలంలోని పెద్దపల్లి , పావ నంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ బలప ర్చిన గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పెద్దపల్లి గ్రామంలో మహిళలు, నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. పావనంపల్లిలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా పార్టీలను వీడి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 50 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధి ఇప్పుడు 6 గ్యారెంటీలు అంటూ 60 అబద్ధాలు చెప్పడానికి వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా కేసీఆర్‌ని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, మండలం అధ్యక్షులు వెంకటన్న, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సర్పంచులు కృష్ణ, పావని జయరాం వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు సీతారాం రెడ్డి , సత్యం, పటేల్ ప్రభాకర్ రెడ్డి , శేషం పల్లి నర్సింహులు, అజమ్, తూం కృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి, నాయకులు ,కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనే రాష్ట్రానికి రక్షణ ..

గట్టు : కేసీఆర్ పాలనే రాష్ట్రానికి రక్షణ అని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా



మండలంలోని బస్వాపురం, నల్లగట్టు తండా, బింగిమన్ దొడ్డి తండాలలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే తనయుడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీ జె. విజయ్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిలకంటి రాములు, సర్పంచులు కే కృష్ణవేణి నరేంద్రనాయక్, జమ్ములమ్మ, ఎంపీటీసీలు, ఆనంద్ గౌడ్, నరసింహులు, ఉప సర్పం చులు పల్లవి, పార్వతి,గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల యూత్ అధ్యక్షులు సంతోష్, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో రోడ్ షో ..



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రోడ్ షో నిర్వహించారు. మెయిన్ రోడ్డులో పాదయాత్ర చేస్తూ షాపు షాపు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పట్టణ, నియోజకవర్గ అభివృద్ధికి ముచ్చటగా మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



ధరూర్ : గద్వాల పట్టణంలోని బీఆర్ఎస్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యూసఫ్ తన అనుచర వర్గంతో కలిసి 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మహిమూద్ కుమారుడు జబ్బు గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా యూసఫ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీతోనే ముస్లిం మైనారిటీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే మండలంలోని అల్వాలపాడు బీజేపీ మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తుమ్మల బావి ఆంజనేయులు బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు నరసింహులు,హన్మన్న, మాజీ ఎంపీటీసీ అహ్మద్ అలీ, బాలకృష్ణ నాయుడు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, గోల్డ్ షాప్ మహిమూద్, మాజీ కౌన్సిలర్లునాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, తుమ్మల నరిసింహులు, అన్వర్, గోపాల్, గంజిపేట్ తిమన్న, షాష, కొత్త గణేష్, అబ్బు అన్వర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ పవన్ ప్రతాప్, మన్యప్ రెడ్డి, రమేష్, మల్లేష్, రవి, గుమ్మడన్న, బీసన్న, నరిసింహ గౌడ్,అమరావాయి కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖరరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరవాయిలో పశువైద్య శిబిరం

మల్దకల్ : మండలంలోని అమరవాయి గ్రామంలో ఆవులలో గేదెలలో గర్భ కోశా వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. అలాగే మేకలసోంపల్లి, విఠలాపురం గ్రామాల్లో 2801 గొర్రెలు,166 మేకలలో ఉచిత పారుడు రోగం వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యధికారి డా. పీ. వినయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పారుడు రోగం వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గొర్రెల యజమానులు, కాపారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబంధి వెంకటేశ్వర్లు, వీఎల్ఓ రాఘవేందేర్ జేవీఓ, రాజేంద్ర, అర్జున్ సింగ్ , రామాంజనేయులు , మధు ఓస్ , ఆంజనేయులు, గోపాలమిత్ర తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులో దొంగల బెడద

ధరూర్ : సరిహద్దులో దొంగల బెడద అధికమైందని పలువురు రైతులు మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేటీదొడ్డి మండలం నందిన్నె శివారులోని వ్యవసాయ పొలంలో నిల్వచేసిన మూడు 3 ప్యాకెట్ల పత్తిని, 4 స్టార్టర్ మోటర్ కేబుల్ వైర్లను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారంటూ రైతులు కోతి ఎంకప్ప, కోమిటి వీరేష్, బీ నాగప్ప, ఎల్ఐసీ వెంకప్ప తెలిపారు. వెంటనే దొంగలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్‌లను కోరారు.

వికలాంగుల ఉసెత్తని ప్రధాన పార్టీలు

- జిల్లా కన్వీనర్ బిజ్వార్ నగేష్ గౌడ్

ఊట్కూర్ : 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఎలాంటి హామీలు పొందు పర్చకపోవడం బాధాకరం అని వికలాంగుల విభాగం జిల్లా కన్వీనర్ బిజ్వార్ నగేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న వికలాం గులను జాతీయ పార్టీలు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభు త్వానికి అండగా ఉండి గెలిపిస్తే ముఖ్యమంత్రితో మరిన్ని పథకాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆంజనేయులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



నారాయణపేటలో..

నారాయణపేటటౌన్/ ఊట్కూర్/ మరికల్ : స్వాతంత్ర్య సమరయోధులు సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సతాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ యోగేష్ గౌతమ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసు సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31న రాష్ట్రీయ ఏక్తా దివాస్‌గా పిలుస్తాం అని అన్నారు. ఊట్కూర్ మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. మరికల్ మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను తెలియజేసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కే సత్యనా రాయణ, వెంకటేశ్వరరావు, సీఐ రవి బాబు, ఎస్సై విజ య్ కుమార్, పోలీసు సిబ్బంది, డీపీఓ డీఆర్బి ఎస్బి ఐటీ కోర్ స్టాఫ్, యువకులు,ఊట్కూర్ మండలంలోని నిడుగుర్తిలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపా ధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రిన్సిపాల్ వినీలమ్మ , కరెస్పాండంట్ పూర్ణిమ వెంకటేశ్వర శర్మ , ఉపాధ్యా యులు ,విద్యారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

జోగులాంబ గద్వాల / గట్టు : సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం అని జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు. మంగళవారం భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా



ఊట్కూర్‌లో..

జిల్లా పోలీస్ కార్యాలయంలోని మీటింగ్ హల్‌లో పాఠశాలల విద్యార్థులు,కార్యాలయ సిబ్బందితో కలిసి “ లిజాతీయ ఐక్యత దినోత్సవం'ను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయి పటేల్ చిత్ర పటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత ప్రథమ హెూం శాఖ మంత్రిగా పనిచేసిన వల్లభా య్ పటేల్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశానికి మనవంతు సేవ చేయడమే స్వాతంత్ర సమర యోధు లకు నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం ఐక్యత భావం పెంపొందించేలా అదనపు ఎస్పీ ఎన్.రవి పాఠశాలల విద్యార్థులు , సిబ్బందిచే సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన, ఆన్లైన్లో వ్యాసరచన, ఫోటోగ్రఫీ పోటీలలో, సైకిల్ ర్యాలీ లో విజేతలుగా నిలిచిన వారిని ఎస్పీ అభినందించి ప్రసంశా పత్రాలు అందజేశారు. గట్టు కేజీబీవీ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేజీబీవీ ప్రిన్సిపాల్ గోపిలత పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులచే సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు . సమైక్యతా రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పీ.వేంకటేశ్వర్లు , సాయుధ దళ డీ.ఎస్పీ ఇమ్మానియోల్, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, ఆర్. ఐ లు వెంకటేశ్, శ్రీనివాస్ ,వివిధ పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



మరికల్‌లో..



గద్వాలలో..



గట్టులో..



వ్యాసరచన పోటీల్లో.. విద్యార్థి ప్రతిభ

గట్టు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న జీ.అశ్విని అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఉపన్యాస పోటీలు నిర్వహించారు మొద టి బహుమతి సాధించిన గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని అశ్వినికి ఎస్పీ రితిరాజ్ బహు మతిని ప్రదానంచేశారు. నోడల్ ఆఫీసర్ ఎం హృదయ రాజు, కళాశాలప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి విద్యార్థిని అభినందించారు.

కార్మిక రాజ్య స్థాపనే.. ధ్యేయం

• జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు



జోగులాంబ గద్వాల : కార్మిక రాజ్య స్థాపనే లక్ష్యంగా పోరడుతూ కేంద్ర, రాష్ట్ర దోపిడీ పాలకులను గద్దె దించే వరకు మిశ్రమించ కూడదని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఏఐటీయూసీ కార్మిక సంఘం 104 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యాలయం ఎదుట గోపాల్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ ఫోరం మోహన్ రావు మద్దతుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టిన ఘన చరిత్ర ఏఐటీయూసీదేనని అన్నారు.అమరుల ఆశయాలకు అనుగుణంగా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో. ఏఐటీయూ రైతు సంఘం జిల్లా ఆధ్య క్షులు కే గోపాల్ రావు, ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు రాంనాథ్, సహాయ కార్యదర్శి చెన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయ కులు గిరి రాజు, ఏఎన్ఎం యూనియన్ అధ్యక్షురాలు పద్మ,ఏఐవైఎఫ్ నాయకులు ఖాసీం, మహిళ సమాఖ్య నాయకురాలు జగదీశ్వరి, సీపీఐ నాయకులు కర్రెప్ప, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యరాజు, ఇన్సాఫ్ , రాష్ట్ర నాయకులు సాధతుల్లా, ఏఐఎస్ఎఫ్ నాయకులు బిమేష్, నరేంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూల్‌లో గెలుపు ఎవరిదో ?

- నాగం జనార్దన్ రెడ్డి ఆరుసార్లు టీడీపీ ఐదు సార్లు
- బీఆర్ఎస్ రెండుసార్లు రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థులు
- అత్యధికంగా దళితులు ఉన్న నియోజకవర్గం నాగర్ కర్నూల్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అత్యధికంగా దళితులు బీసీ సామాజిక వర్గం కలిగిన నాగర్ కర్నూల్‌లో ఈసారి ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. అత్యంత చైతన్యం కలిగిన నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు పెత్తందారులే కాదు బీసీలు సైతం పోటీ చేసి గెలిచారు. మాజీ మంత్రి సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి ఇక్కడి నుంచి ఆరు సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. విద్యార్థి దశ నుంచి ఆయన తెలంగాణ ఉద్యమం రాష్ట్రం ఏర్పడే దాకా పోరాటాలలో కీలకపాత్ర పోషించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరించడం లో ఈయన దిట్ట. అయితే ఈసారి ఇతని రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో తీరుతారన్న చర్చ ఉంది. బీఆర్ఎస్ నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కలలు అంటున్నారు. ఇతనికి పోటీగా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి బరిలో నిలిచారు. జనసేన, బీ ఎ స్ పి, బీ జే పీ లు సైతం బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయి. విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.



ఎన్నికల్లో పోటీ రసవత్తరంగా మారనుంది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్‌పి, బిజెపిలు పోటీ పడనున్నాయి. ముఖ్యంగా ఇక్కడి నుండి బీఆర్ ఎస్ అభ్యర్థిగా మూడోసారి మర్రి జనార్దన్ రెడ్డి బరిలో నిలిచారు.అత్యధికంగా దళితులు బీసీ సామాజిక వర్గం కలిగిన నాగర్ కర్నూల్ లో ఈసారి ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. అత్యంత చైతన్యం కలిగిన నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు పెత్తందారులే కాదు బీసీలు సైతం పోటీ చేసి గెలిచారు. ఓటర్లు ఎవరికి పట్టం కడతారో చూడాలి.



1952లో బ్రహ్మారెడ్డి రామస్వామి స్వతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి ఆశాదేవిపై 14099 ఓట్ల తేడాతో గెలిచారు. 1957 ' 1962 లో పి మహేంద్ర నాథ్ ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా రెండోసారి స్వతంత్ర అభ్యర్థి బి ఎం రావు పై 1507 ఓట్లతో గెలిచారు. విఎన్ గౌడ్ 1967లో కే జనార్దన్ రెడ్డి పై 1972లో ఏఆర్ రెడ్డి పై గెలిచారు. 1978లో శ్రీనివాసరావు ఐ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి విఎన్ గౌడ్ పై 1369 ఓట్ల తేడాతో గెలిచారు. 1983లో విఎన్ గౌడ టిడిపి అభ్యర్థి ఎం జనార్దన్ రెడ్డి పై 52 ఓట్ల తేడాతో గెలిచారు. 1985లో డాక్టర్ జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి విఎన్ గౌడ్ పై 14 661తో గెలిచారు. 1989లో కాంగ్రెస ఐ అభ్యర్థి వంగా మోహన్ గౌడ్ టిడిపి అభ్యర్థి గోపాల్ రెడ్డి పై 18,813 ఓట్ల తేడాతో గెలిచారు. 1994 1999 2004 2009 2012 లోనూ ఆయన గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 2014 2018లో టిఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి జనార్దన్ రెడ్డి గెలుపొందారు.



2023 ఎన్నికల్లో..

2023 ఎన్నికల్లో పోటి రసవత్తరంగా మారనుంది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ బీ ఎస్ పి బిజెపిలు పోటీ పడనున్నాయి. ముఖ్యంగా ఇక్కడి నుండి బి ఆర్ ఎస్ అభ్యర్థిగా మూడోసారి మర్రి జనార్దన్ రెడ్డి బరిలో నిలిచారు. ఈ ప్రాంతంలో అనేక కార్యక్రమాలు చేశానని మరోసారి తనకే అవకాశం కల్పించాలని ఆయన ప్రజలతో కోరుతున్నారు. ట్యాంక్ బండ్ పట్టణ సుందరీకరణ సీసీ రోడ్డు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని మెడికల్ నర్సింగ్ కళాశాలలు తీసుకువచ్చానని ఆయన చెబుతున్నారు. అయితే నిరుద్యోగ భృతి రెండు పడకల గదుల నిర్మాణం దళితులకు మూడెకరాల సాగుభూమి వంటివి అమలు చేస్తామని హామీ ఇచ్చిన నెరవేరలేదు. దీంతో కొంత ప్రభుత్వ వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన కూచు కుల్ల రాజేష్ రెడ్డి బరిలో నిలిచారు. కొత్తగా నిలిచిన రాజేష్ రెడ్డి తండ్రి దామో దర్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తున్నారు. తండ్రి సర్పంచ్ గా జడ్పీ చైర్ పర్సన్ గా ఎమ్మెల్సీగా చేసిన అభివృద్ధి పనులను చూపి తనకు ఓటు వేయాలని కోరుతున్నారు. ఇక్కడినుండి జనసేన,డీఎస్పీ, బిజెపి లు సైతం బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఓటర్లు ఎవరికి పట్టం కడతారో చూడాలి.

వ్యవసాయ బోర్లే దిక్కు ?

- ఏడాది వానలు సమృద్ధిగా లేకపోవడమె కారణం
- రైతులకు సాగునీరు కష్టాలు
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పరిధిలో ఉప్పునుంతల - తాడూరు శివారు మధ్యలో కే ఎల్ ఐ కాలువ నుంచి వచ్చే వ్యవసాయ పొల నికి సాగునీరు రెండు నెలల రోజుల క్రితం 45 రోజులుగా నీళ్ల వచ్చి ఇప్పుడు నీళ్ల వచ్చే పరిస్థితి ఉందో లేదో అని రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజు అంటూ బీడు భూములను పచ్చగా సస్యశ్యామలంగా పరిష్కారం చేశామని కొందరు గొప్పలుగా చెప్పుకుంటారు. కానీ ఇక్కడ అలాంటి మాటలు మాట్లాడే ప్రజాప్రతినిధులను, చూసి ఒక్కసారి ముక్కున వేలేసుకోవాలిసివస్తుంది. ఈ ఏడాది వానలు సమృద్ధిగా లేకపోవడంతో బోర్ల, బావులలో నీటి వసతి రోజు రోజుకి తగ్గి పోతున్నాయి. ఇప్పటికైనా వర్షాలు కురు వకపోతే రైతుకు గడ్డు కాలమే అని చెప్పవచ్చు ఇప్పుడు యాసంగి పంటల సీజన్ ప్రారంభమైనప్పటికీ





కాలువలో సాగునీరు లేకపోవడం రైతులకు సాగునీరు కష్టాలు లేకపోలేదని కొందరి రైతులు

వ్యవసాయ పొల నికి సాగునీరు రెండు నెలల రోజుల క్రితం 45 రోజులుగా నీళ్లు వచ్చి ఇప్పుడు నీళ్లు వచ్చే పరిస్థితి ఉందో లేదో అని రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజు అంటూ బీడు భూములను పచ్చగా సస్యశ్యామలంగా పరిష్కారం చేశామని గొప్పలు చేప్తున్నారు. అమలు చేయడంలో నిరక్ష్యం చేస్తున్నారని రైతు సంఘాల నాయకులు తెలిపారు

ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అధికారుల యంత్రంగానికి విన్నవించుకుంటున్నారు.

మరమ్మతులు పూర్తి చేసాం నీళ్లు దిగువకు వస్తున్నాయి



సాగునీరు పంట పూర్తయ్యే వరకు వస్తా యని చెప్పలేము ఇప్పుడు వ్యవసాయానికి సాగుకు నెలరోజుల వరకు రావచ్చు మర్రిపల్లి గ్రామం దగ్గర కాలువ మరమ్మతుల కారణంగా కొన్ని రోజులుగా ఆలస్యమైంది.

ఇరిగేషన్ ఏఈ రమేష్

కొన్ని రోజులు వచ్చినాయి ఇప్పుడు వస్తలేవు



కాలువ నీళ్ల కింద నాలుగు ఎకరాలు యాసంగి పంట వేరు శెనగ వేశాను. కాలువలో నీళ్ల వస్తలేవు వస్తే బాగుండు ఈసారి వర్షాలు లేవు ఎండలు ఇట్లే ఎక్కువ కొడితే బోర్లలో నీళ్ల తగ్గుతాయి

రైతు తాడూరు,
గుండమోని తిరుపతయ్య

'రోడ్డు ఎత్తును తగ్గించి న్యాయం చేయండి '

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రెక్కల కష్టం చేసి ఇల్లు నిర్మించుకున్నాను. ఇంటి కోసం చేసిన అప్పు నేటికీ తీరలేదు. మున్సిపాలిటీ అధికారుల అధికారుల నిర్వాకం వల్ల మా ఇల్లు కు రోడ్డు అడ్డంగా వేస్తున్నారని దీంతో మా ఇల్లు మునిగిపోయే అవకాశాలు ఉన్నాయని ఓ అభాగ్యుడు లబోదిబో మంటున్నాడు. కల్వకుర్తి పట్టణానికి చెందిన నార్లకంటి జంగయ్య వాసవి నగర్లో నివాసం ఉంటున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు విగత జీవులు. వారికి కాళ్లు చేతులు పని చేయవు నోటితో మాట్లాడలేరు. తిరగని ఆసుపత్రి లేదు చూయించని వైద్యుడు లేడు. వీరి ఆరోగ్యం కోసం లక్షలు ఖర్చు పెట్టి అప్పుల పాలయ్యాడు. ఇప్పుడు తాను నిర్మించుకున్న ఇల్లు సైతం మున్సిపాలిటీ అధికారుల నిర్వాకం వల్ల మునిగిపోతుందని ఆయన తన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఎప్పుడైనా రోడ్డు వేస్తే శాస్త్రీయంగా పరిశీలించాలి. ఎత్తుపల్లాలు గుర్తించి ఎవరికి నష్టం జరగకుండా చూడాలి. కొందరి ప్రలో భాలకు లొంగి పనులు చేస్తే పేదలు నలిగిపోయే అవకాశాలు ఉంటాయని వీరు చేస్తున్న పనుల బట్టి తెలుస్తోంది. బాధితుడు జంగయ్య మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు అధికారులకు తన గోడును విన్నవించుకున్నాడు. శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి రోడ్డును తగ్గించాలని ఆయన వేడుకున్నాడు. అయినా అధికారులు స్పందించకుండా ఒంటెద్దు పోకడతో రోడ్డు పనులు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధిత జంగయ్యకు నష్టం జరగకుండా చూడాలని కొన్ని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

ఇథనాల్ కంపెనీని రక్షించడానికి ప్రజలపై లాఠీ ఛార్జ్

తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర నిరసన

మహబూబ్ నగర్ : నారాయణపేట జిల్లా మరికల్ మండలం చింతనూర్ దగ్గర ఏర్పాటు చేసిన ఇంధనాలు కంపెనీ రక్షించడానికి పోలీసులు ప్రజలపై లాఠీచార్జి చేయడం అన్యాయమని కుల అసమతల నిర్మూలన పోరాట సమితి నాయకులు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర నిరసన తెలిపారు. నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తూనూరు దగ్గర ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీ రోజుకు 6లక్షల లీటర్ల ఇథనాల్ ఉత్పతి చేయడం వల్ల రోజుకి ఆరు లక్షలు లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తూ , ఒక లీటర్ ఇథనాల్ ఉత్పత్తి కి 3%ఎస్ర్త% బియ్యం, 4లీటర్లు నీళ్ల కావాలి వారు అన్నారు.. రోజుకి 18లక్షల కిలోల బియ్యం, 24లక్షల లీటర్ల నీళ్లు కావాల్సి ఉంటుందన్నారు. ఒక్క రోజులో 13 లక్షల కిలోల వ్యర్థాలు (మురుగు నీరు) బయటికి విడుదలై పక్కనే ఉన్న మన్నెవాగు, ఊకచెట్టు వాగు, రామన్ పాడు డ్యాంలో కలవడం వలన సాగు, తాగు నీరు కలుషితమై భూగర్భ జలాలు విషపూరితమై ఆ ప్రాంతంలో జీవించడానికి కష్టసాధ్యమైందన్నారు. ఈ మధ్యనే ఆ నీటిలో ఆడుకున్న పిల్లాడికి ఒళ్లంతా దద్దుర్లు రావడం, ఆ నీటిని తాగిన జింకలు, బర్రెలు, గొర్రెలు, ఆవులు చని పోవడం జరిగిందన్నారు. కంపెనీ యజమాన్యం వ్యర్థాలను ట్యాంకర్లలో నింపి కంపెనీ చుట్టూ పరిసర గ్రామాలైన చిత్తనూరు, ఎక్లాస్పుర్, జిన్నారం, కనుమనూరు, తదితర గ్రామాల రోడ్లపై వెదజల్లుతున్నారు. ఈ క్రమంలో స్థానిక గ్రామాల ప్రజలు ఆ ట్యాంకర్ ని అడ్డుకొని శాంతియుతంగా రోడ్డుపై ఓ పక్కకు కూర్చుని ఉన్నత అధికారులు కలెక్టర్ స్పందించాలని నిరసన చేశారు. క్రమంలో నారాయణపేట డిఎస్పి ప్రజల పైకి లాఠీచార్జికి ఆదేశాలు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు పెద్ద ఎత్తున గాయాలు కావడం జరిగిన బీభత్సవాన్ని గంగరాజు సామన్న. గత రెండు సంవత్సరాలుగా కంపెనీని రద్దు చేయాలని ప్రజలు అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలు అప్పటికి ఒక్క అధికారి కూడా స్పందించలేదు. కంపెనీ యజమాని బండి పార్థసారథరెడ్డి, కిచెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) కుట్ర పని ఇథనాల్ కంపెనీని రక్షించడానికే పోలీసుల చేత ఈ తతంగాన్ని నడిపించారని భావిస్తున్నాం. అంతే కాకుండా ఈ పోరాటాన్ని లేకుండ చేయడానికి ప్రజలను పెద్ద ఎత్తున భయభ్రాంతులకు గురి చేస్తూ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలపై దాడి చేసి జైల్లో నిర్బంధించారు.గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలను అక్రమంగా అరెస్టులు చేయడం ఆపాలి. జైల్లో నిర్బంధించిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మయ్య గారి భార్య బి శిరీష వారి కుటుంబ సభ్యులు సావిత్రిబాయి పూలే మహిళా సంఘం నాయకులు సరోజన, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కే వై రత్నం, చిత్తనూరు వార్తా బులిటెన్ ఎడిటర్ జెకె రామారావు, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈరపాగ గోవిందు, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తలారి నరేష్, మోహనకృష్ణ పాల్గొన్నారు



ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

- దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం చేస్తున్న మతోన్మాదులు, మనువాదులు
- డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల కురుమయ్య, టీవీవీయూ రాష్ట్ర అధ్యక్షులు వెంకయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్. టిఎస్‌డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి నాగన్న అన్నారు.మంగళ వారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయం లో దళిత, సామాజిక వ్యవసాయ కార్మిక సంఘల ఆధ్వర్యంలో దళిత సమ్మిట్ జిల్లా సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, ప్రైయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు , హత్యలు అరికట్టి, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కులవివక్షతను పెంచుకోచేస్తూ ప్రభుత్వ రంగ సమస్యలను ప్రవేటు పరం చేస్తూ విద్యా, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రైవేటు రంగాన్ని అమలు చేస్తూ ఆ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో, రాష్ట్రంలో వేలాది ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు కాళీ ఉన్న ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల కుటుంబాలకు సెంట్ భూమి లేదని చెప్పిన ఈ ప్రభుత్వం కేవలం 6వేల కుటుంబాలకు పనికిరాని భూమిని పంపిణీ చేసి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టం ఉన్న దాన్ని అమలు చేయడం లేదని కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్ రంగాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. భారత రాజ్యాంగంలో దళితులకు, గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు కల్పించారని వాటిని లేకుండా చేయడానికి భారత రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర బీజేపీ చేస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా దళితుల పై జరుగుతున్న దాడులను, కులవివక్షతను అరికట్టవలసిన అవసరం ఉందని, రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య గారి జీవోలను అమలు చేసి భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ప్రభుత్వ భూములను పంచాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం డిసెంబర్ 4న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ సదస్సుకు సదస్సుకు అధ్యక్షతగా పి జగన్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు .గోవర్ధన్ బి కే యం యు జిల్లా కార్యదర్శి సత్యం కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు స్వాతి డివి వియు జిల్లా నాయకురాలు శ్రీనివాస్ డిహెచ్పిఎస్ నాయకులు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమమల్ వివిధ సంఘాల నాయకులు అధి విష్ణు కురుమూర్తి అండలు జ్యోతి శంకర్ ఎల్ బాలయ్య జంగయ్య హన్మంతు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బిఫారం ఎవరికి ?

- ఎవరికి వారు అభ్యర్థులుగా ప్రచారం
- ఎటు తేల్చని అధినాయకత్వం

నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ నియోజక వర్గంలో అబ్రహంకు బిఫారం ఇవ్వరాదంటూ వ్యతిరేకించిన ఎమ్మెల్సీ వర్గం ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ పై 44 వేల 679 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో అబ్రహంకు బీఆర్ఎస్ లో అబ్రహం కు ప్రత్యేక స్థానం దక్కింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన తొలి జాబితాలోనే అబ్రహం పేరు అలంపూర్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అనుచర వర్గం బిఆర్ఎస్ టికెట్ ను అబ్రహం కు కాకుండా ఇతరులకు ఎవరికైన కేటాయించాలని కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయుడు అనే వ్యక్తికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలంటూ చల్లా వెంకట్రామిరెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లడంతో అబ్రహం కు నేటికీ బి ఫారం అందలేదనే ప్రచారం నియోజకవర్గంలో జరుగుతోంది.

ఎవరికి వారు అభ్యర్థులుగా ప్రచారం...

నేటికీ అలంపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ బిఫారం ఇవ్వకపోవడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తనకే కచ్చితంగా బీఫారం వస్తుందన్నారు. తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలుసని, ప్రజలకు తనపై ఉన్న ఆధారాభిమానాలే తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని ఎమ్మెల్యే అబ్రహం చెబుతున్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన విజయుడు కు బీఆర్ఎస్ బీఫారం వస్తుందని, విజయుడుకు బి ఫారం ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఎమ్మెల్సీ వర్గంలోని నాయకులు చెబుతున్నారు. దీంతో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలోను, ప్రజల్లో అయోమయం నెలకొంది.



భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు 119 స్థానాల గాను 115 స్థానాలకు మొదటి జాబిత అభ్యర్థులను ప్రకటించారు. అలంపూర్ నియోజకవర్గం అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహంను పేరును మొదటి జాబితాలోనే ప్రకటించారు. కానీ అబ్రహం కు నేటికీ బిఫాం ఇవ్వకపోవడంతో నియోజకవర్గ రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

మొదలైన ప్రచారాలు....

చల్ల వెంకట్రామిరెడ్డి బలపరిచిన విజయుడు అలంపూర్ పట్టణం నుండి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం కూడ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార రథాన్ని ప్రారంభించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరు, బి ఫారం ఎవరికి కుతుందో అనే ఉత్కంఠ అలంపూర్ నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల్లో నెలకొన్నది.



రాహుల్ రాక కోసం
అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ- కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ నేడు కల్వకుర్తి పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా నిర్వహించే బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. పట్టణ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో రాహుల్ సభ కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేసేందుకు కసిరెడ్డి నారాయణరెడ్డి తోపాటు, వంశీ చంద్ రెడ్డి, బాలాజీ సింగ్ తదితర ముఖ్య నాయకులు ఏర్పాట్లు చేశారు.

హత్యాయత్నం ఘటనను ఖండించని వారే కారకులు : మంత్రి

మహబూబ్ నగర్ : మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఘటనను ఖండించని వారే కారకులుగా అనుమానించాల్సి వస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ ఘటనను ఖండించకపోగా కోడికత్తి, మొండి కత్తి అని దుర్మార్గంగా మాట్లాడడం రేవంత్ రెడ్డి మానసిక స్థితిని తెలియజేస్తుందని మంత్రి విమర్శించారు. మొండి కత్తి అవుతే పేగులు కట్ అవుతాయా, ఆపరేషన్ చేయాల్సి వస్తుందా అని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక న్యూ టౌన్ లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను మెప్పించి వారి మనసులు గెలవాలి కానీ ఇలా అరాచకాలు చేయడం పిరికిపందల చిల్లర రాజకీయాలుగా మంత్రి అభివర్ణించారు. అధికార దాహంతో ఇలాంటి వారికి పొరపాటున అధికారం ఇస్తే రాష్ట్రం ఏమైపోతుందో అర్థం చేసుకోవాలని కోరారు.. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, ముడా డైరెక్టర్ ఆంజనేయులు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, పార్టీ నాయకులు వడ్ల శేఖర్, రామకృష్ణ, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : మెదక్ ఎంపీ దుబ్బాక కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి చేయడానికి వనపర్తి టిఆర్ఎస్ శ్రేణులు ఖండించారు మంగళవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి దాడులు చేయడం అనేది దారుణమని ఇన్నేళ్ల 9 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ఇలాంటి వాటికి తాళం ఇవ్వలేదని అభివృద్ధి వైపే ఆలోచన చేయడం జరిగిందని పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజాస్వామికంగా అందరు కలిసిమెలిసి ఉండాలని ఈ విధంగా అప్రజాస్వామికం గా దాడులు చేయడం దుర్మార్గమైన చర్యని దీనిని మేము ఖండిస్తున్నామని వారన్నారు.ఈ కార్యక్రమంలో అరుణ్ ప్రకాష్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మీడియా సెల్ నందిమల్ల అశోక్ ఆవుల రమేష్ కుమార్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

ముసుకు తెరుచుకున్న టిఆర్ఎస్ జెండా



ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు చేస్తూ ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల నియమా వళి నిబంధనలు ఎన్నికల అధికారులు గ్రామాలలో పర్యవేక్షణ కరువైనట్లు తెలుస్తోంది. మండల పరిధిలోని రాయి చెడు గ్రామంలో మంగళ వారం టిఆర్ఎస్ పార్టీ జెండా బహిరంగంగా దర్శనమిస్తూ దర్శనం ఇచ్చింది. మూసుకు లేకుండా కనిపిస్తున్న టిఆర్ఎస్ జెండాను 'నవతెలం గాణ' క్లిక్ మనిపించింది.

పాత బియ్యం వేలంపాట

తెలకపల్లి : జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం కరోనా సమయంలో తెల్కపల్లి మండల పరిధిలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలో మిగిలిపోయిన పాత సన్నబియ్యాన్ని వేలం వేయనున్నట్లు మండల విద్యాధికారి చంద్రుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు మండల విద్యా వనరుల కేంద్రం తెల్కపల్లిలో నవంబర్ 2న మధ్యాహ్నం 1గంటల వరకు సంప్రదించాలని కోరారు. అదే రోజు సాయంత్రం 4గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే ఈటెలకు ఆహ్వానం

కొల్లాపూర్ రూరల్ : బహుజన ఆత్మగౌరవ సభకు ముఖ్యఅతిథిగా రావాలని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న ఆహ్వానించారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కొల్లాపూర్ పట్టణంలో నవంబర్ 6న జరిగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆత్మగౌరవ సభకు ఆహ్వానించారు.

బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

వంగూరు : మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన మందా విమలమ్మ, పోల్కంపల్లి గ్రామానికి చెందిన కొల్లె కృష్ణయ్య, సాగర్‌లు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు వారి నివాసాలలో పార్థివ దేహాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మంద రాజేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వీరయ్య నరసింహ, అంకు సురేందర్, నిజాముద్దీన్, జంగయ్య జగన్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



తిమ్మాజిపేట: మండలంలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను నాగర్‌కర్నూల్ ఆర్డీవో వెంకట్ రెడ్డి పరిశీలించారు. తహసిల్దార్ జేకే.మోహన్‌తో కలిసి ఆయన మంగళవారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. తిమ్మాజిపేట మండలంలో 26గ్రామ పంచాయతీలు ఉండగా అధికారులు గతంలోనే 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో ప్రజలు ఓట్లు వేసేందుకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో వెంటిలేషన్, తాగునీటి సౌకర్యం, ప్రహరీ గోడల నిర్మాణం దగ్గర తదితర వివరాలను ఆర్డీఓ తహసిల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేందుకు వచ్చే ఓటర్లకు తాగునీటి సౌకర్యం బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు అప్పజెప్పాలని ఆర్డీఓ తహసిల్దార్‌కు సూచించారు. ఆయన వెంట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ ఉన్నారు.

సంక్షేమ పథకాలు అందరి మనసుల్లో ఉన్నాయి

• జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి



నవతెలంగాణ-ఊరుకొండ

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరి మనసుల్లో ఉన్నాయని జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు తెలిపి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను రూపొందించి అమలు చేసిన ఘనత దక్కిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు నమోదు చేయాలి

• జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్‌బాబు



నవతెలంగాణ-కందనూలు

శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్‌బాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులతో సమావేశం నిర్వహించి వారి విధులపై శిక్షణ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఇప్పటికే నియమించారని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎన్నికల శిక్షణ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి నర్సింగ్‌రావు, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట సహాయ వ్యయ పరిశీలకులు రాజశేఖర్, రవికుమార్, శ్రీరాములు, ఏపీఆర్ఓ తిరుపతయ్య, లక్ష్మణ్, వ్యయ పర్యవేక్షణ సిబ్బంది మధు, శ్యాంబాబు పాల్గొన్నారు.

నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల సామాగ్రి

• జిల్లా మెటీరియల్ మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారి కార్తీక్



నవతెలంగాణ-కందనూలు

శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ముఖ్య పత్రాలు, సామాగ్రిని ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల మెటీరియల్ మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారి కార్తీక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుంచి నియోజకవర్గాల అధికారులకు తరలించారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన మార్గదర్శకాలను సామాగ్రిని పూర్తిస్థాయిలో పంపించామన్నారు. ఎన్నికల అధికారులకు సంబంధించిన ప్రతి అంశాల అవగాహన పత్రాలతో పాటు సామాగ్రిని నియోజకవర్గాలకు పంపించామని ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారి కార్తీక్ తెలిపారు. ప్రిసైడింగ్ అధికారుల నుండి రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల చేతి పుస్తకాలను, నామినేషన్ పత్రాలను మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో రిటర్నింగ్ అధికారులకు చేరవేశామని ఆయన తెలిపారు.

దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

దేశ సమగ్రత, ఐక్యతలను పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. మంగళవారం భారతదేశ మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశపు మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి హోంశాఖ మంత్రిగా పనిచేసిన వల్లభాయ్ పటేల్ ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. వారి సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రతీ ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని రమాదేవి రాష్ట్రీయ ఏక్తా దివస్‌పై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, జిల్లా అధికారులు రమాదేవి, నర్సింగ్ రావు, రామ్ లాల్, శ్రీధర్ జి, కృష్ణ, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ బాబు, కలెక్టరేట్ అన్ని కార్యాలయాల అధికారులు సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్పీ సమక్షంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్..

భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన ప్రముఖ స్వాతంత్ర యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని అనగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (నేషనల్ యూనిటీ డే)ని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ నేషనల్ యూనిటీ డే ప్లెడ్జ్‌ని అందరూ చదివారు. కార్యక్రమంలో ఎస్పీ కార్యాలయ సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలతో పేద ప్రజలకు మేలు

• ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాములు ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన దాదాపు 100మంది నాయకులు కార్యకర్తలు మంగళవారం కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాడుగుల మండలం అప్పారెడ్డిపల్లి, దొడ్లపాడు తదితర గ్రామాలకు చెందిన దాదాపు 150మంది అధికార పార్టీ నాయకులు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తలకొండపల్లి మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'భారత రాజ్యాంగ సిద్ధాంతమే డీఎస్పీ సిద్ధాంతం, ఎజెండా'

నవతెలంగాణ-కందనూలు

భారత రాజ్యాంగమే ధర్మ సమాజ్ పార్టీ యొక్క సిద్ధాంతం ఎజెండా అని ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దన్నోజు అరవింద్‌చారి అన్నారు. జిల్లా కేంద్రం లో మంగళవారం ఆయన ప్రచారంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగమే ధర్మ సమాజ్ పార్టీ యొక్క సిద్ధాంతం ఎజెండా అన్నారు. 75ఏండ్లు గడిచిన రెడ్లు, వెలమలే వీరి సామాజిక వర్గమే రాజ్యాన్ని ఏలుతూ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ 90శాతం ఉన్న మనం, 10శాతం ఉన్న వారు మనను పరిపాలిస్తుంటే నేటికీ మనము జెండాలు మోసే జిందాబాద్‌లు కొట్టే వారిగానే ఓట్లు వేసే వారిగానే మిగిలిపోయామన్నారు. అందుకే ధర్మసమాజ్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బలపరిచిన దన్నోజు అరవింద్ చారిని టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శేఖర్, మల్లేష్, ప్రవీణ్, బీమ్‌రావ్, పాల్గొన్నారు.



ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గరీబోళ్ల గుండెల్లో గుడి కట్టుకున్న దేవత అని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుంభగోని వెంకటయ్య గౌడ్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గుడిగానిపల్లి సర్పంచ్ రజిత కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మాజీ ఎంపిటిసి రమేష్ నాయక్, వీరస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సల్వది నాగరాజు, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బు యాదయ్య, జడ్చర్ల అసెంబ్లీ కార్యదర్శులు దార బంగారయ్య, గోవింద్ శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపి నాయక్, సమీ, శేఖర్‌రెడ్డి, శేఖర్‌చారి, ఎండి రఫిక్, ఆకుల దయాకర్, లచ్చిరాంనాయక్, సయ్యద్ అహ్మద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



వంగూరు : మండల పరిధిలోని డిల్లీ చింతపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తర్రీ కంటి రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ డిసిసి వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య అక్కడికి చేరుకొని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంకటి శ్రీశైలం, కోరాడ రాము, రంగాపూర్ గ్రామ అధ్యక్షుడు ఉపసర్పంచ్ దివిటి రాజు, పోల్కంపల్లి గ్రామ అధ్యక్షుడు వెంకట్ నారి, మొగులయ్య, శివాజీ, రాజశేఖర్, భగవంత్, అంజి, సాజిద్, సాయిబాబు, రవి, యాదయ్య పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్న వారికి అండగా బీఆర్ఎస్'

ఊరుకొండ : ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని రాంపల్లి ఎంపిటిసి కల్మిచర్ల గోపాల్ గుప్తా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోవింద రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం అంత్రక్రియలు ఖర్చుల కోసం రూ. 5వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివరాణి హరీష్, మాజీ ఎంపిటిసి వెంకటేష్, వడ్ల అనిల్, వడ్ల శీను, జబులు వెంకటయ్య, గోవింద కృష్ణయ్య, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కుర్చీలు అందజేత

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఏళుగా విధులు నిర్వహిస్తున్న రెడ్డప్ప సోమవారం లైబ్రరీకి నాలుగు కుర్చీలను అందజేశారు. పాఠకులకు కూర్చోవడానికి కుర్చీలు లేవని గమనించిన ఆయన తనవంతుగా సహాయంగా నాలుగు కుర్చీలను అందజేశారు. లైబ్రరీలో మంచి పుస్తకాలను ఉన్నాయని వాటిని చదివి వినియోగించుకోవాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది టైగర్ నరసింహ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన కనీస మౌలిక వసతులు ఉండాలి

• ఎస్పీ రక్షిత కే మూర్తి

నవతెలంగాణ-రేవల్లి

వనపర్తి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస మౌలిక వసతులు ఉండాలని ఎస్పీ రక్షితకే మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వనపర్తి నియోజకవర్గంలోని గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాలలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. తాడిపర్తి ప్రాథమికోన్నత పాఠశాల, గోపాల్‌పేట జడ్పీ హైస్కూల్, బుద్ధారం ప్రాథమిక ఉన్నత పాఠశాల,



పులికేపాడు మండల పరిషత్, ప్రజా పరిషత్, ఏదుట్ల జెడ్పీ హైస్కూల్, చెన్నారం ప్రాథమిక ఉన్నత పాఠశాల, రేవల్లి జడ్పీ హైస్కూల్, బండరాయిపాకుల ప్రాథమిక ఉన్నత పాఠశాల, నాగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏదిల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస సౌకర్యాలు ఉన్నాయో లేదని ఆమె పరిశీలించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన రాంపులు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో ఎక్కడైనా ఏవైనా సౌకర్యా లు లేకుంటే తక్షణమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏర్పాట్లను సిఐని, తహసిల్దారులను ఏర్పాట్లు చూసుకోవాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో వనపర్తి సిఐ మహేశ్వర్, గోపాలపేట ఎస్సై వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్రీనివాసులు, రేవల్లి ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో ఆయన జయంతిని పురస్కరించుకొని ఎస్పీ రక్షితకే మూర్తి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశంగా రూపొందించడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అనిర్వచనీయమైనదని ఆయనను కొనియాడారు. అనంతరం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో కార్యాలయాల్లో ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఏమో తాజుద్దీన్ ఎస్బిఐ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు శ్రీనివాస్ సూపరింటెంట్లు ఇంతియాజ్ రాజవర్ధన్ ఎస్పి సిసి మధు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వనపర్తి : భారతదేశ మొదటి మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్లో వారి చిత్రపటాలకు వనపర్తి జిల్లా సోషల్ మీడియా టీం సభ్యులు మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దేవన్న యాదవ్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్,



అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, గణపురం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎండి.అజీమ్, ప్రతాప్, గోపాల్పేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్, కే.చంద్రశేఖర్, రేవల్లి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రామ్ చందర్, శ్రీరంగాపురం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సోప్పరి రమేష్, పెబ్బేర్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ శ్రీకాంత్, పెద్దమందడి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గట్టు రాజు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణం వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరు అందుకున్నది. సోమవారం పట్టణంలోని రెండవ, నాలుగవ, ఆరవ, తొమ్మిదవ , పదో వార్డులో ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. రెండో వార్డులో మున్సిపల్ చైర్మన్ గాయత్రి ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,కౌన్సిలర్ పోశన్న, టిఆర్ఎస్ నాయకులు బంగారు



భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు. నాలుగో వార్డ్ నుండి పుట్నాల రమేష్ ,మల్లేష్, శ్రీను, రఘు, సాకలి రఘు ,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఆరవ వార్డు నందు మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు ఆధ్వర్యంలో నరసింహ, వాసు, జగదీష్ ,భరత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు. 9వ వార్డు నందు కౌన్సిలర్ రామకృష్ణ ,కొత్తబోయ శేఖర్, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పదో వార్డు నందు వార్డు కౌన్సిలర్ తప్సిమోసిన్ రవికుమార్ యాదవ్ అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆరెపల్లి గ్రామంలో రేచింతల పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి ,గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు దేవేంద్రం, నాయకులు యుగేందర్ రెడ్డి, లక్ష్మణ్ ,ఉప సర్పంచ్ తిరుపతయ్య, బాలరాజు, దేవరపల్లి నందు గ్రామ సర్పంచ్ శివాజీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పాండురంగయ్య పాల్గొన్నారు.

తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మిగిల్చారు

• జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ అభ్యర్థి జిఎంఆర్

నవతెలంగాణ-మదనాపురం

ఎందరో త్యాగ ఫలంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దేశంలో అప్పుల రాష్ట్రంగా నిలబెట్టారని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. మదనాపురం మండలంలోని దుప్పల్లిలో మాజీ ఎంపిపి అక్కల అనసూయ మహదేవన్ గౌడుతో పాటు దుప్పల్లి, నెల్విడి పలువురు బిఆర్ఎస్ నాయకులు మంగళవారం నాడు జిఎంఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. పదేండ్ల పాలనలో పథకాల పేరు చెప్తూ ప్రజలకు ముక్కేసినట్లు వేసి అక్రమార్జనకు అలవాటు పడ్డారని కేసిఆర్ పాలనపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను చెప్తే అంతకంటే ఎక్కువ ఇస్తామని చెప్తున్న కల్వకుంట్ల కుటుంబ సభ్యులు ఇప్పటివరకు ఎందుకు వాటిపై కనువిప్పు కలగలేదన్నారు. ధరణి పోర్టల్ తో రైతులను,భూ కబ్జాలు, ధరల పెంపు, పథకాల కమీషన్లు, వనరుల తరలింపు, సిలిండర్ల రేట్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, మూడెకరాల భూమి, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలను పట్టించుకోకుండా ఇప్పుడు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు బిఆర్ఎస్ పై పూర్తి నమ్మకం పోయిందని, మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆకాంక్షిస్తున్నారని సూచించారు. ప్రజలందరు అవినీతి దేవరకద్ర ఎమ్మెల్యేను, కల్వకుంట్ల కుటుంబ పాలనను అంతమొందించాలని కోరారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి



కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్, మండల ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చెట్ల సాయిలు, గ్రామ అధ్యక్షులు చింతకుంట శేఖర్, మహిళా నాయకురాలు ఖాజాభాయ్, నాయకులు చక్రం రెడ్డి, చంద్రయ్య, జయన్న, రవిరెడ్డి, మన్యం గౌడ్, చెన్నప్ప పాల్గొన్నారు.

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

• మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

నవతెలంగాణ-పెద్దమందడి.

బిఆర్ఎస్ అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి వనపర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామంలో వారు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కష్టం చేసి ప్రజలకు చేరువలో ఉన్న నాయకుడిని ప్రజలు విస్మరించరని అందుకు నిదర్శనం 2018 ఎన్నికలు అని వనపర్తి చరిత్రలోనే అత్యధిక మెజారిటీని ఇచ్చారన్నారు. ప్రజలు ఎంత మెజారిటీని ఇచ్చారో అంతే వేగంగా అభివృద్ధి చేసి చూపించాడని మరొకసారి ఆశీర్వదించి భారీ మెజారిటీని అందిస్తే మరింత అభివృద్ధికి అనుక్షణం మంత్రి నిరంజన్ రెడ్డి పని చేస్తారని వివరించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన యువకులు మంత్రి సతీమణి, సింగిరెడ్డి వాసంతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యకలు జగదీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు రాజా



ప్రకాష్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మునిగిళ్ళ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు అక్కల జ్యోతి, అనురాధ, సాయి లీల, కొమ్ము లక్ష్మీ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో యువ రైతు మృతి

రేవల్లి : కరెంట్ షాక్‌తో యువ రైతు మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా రేవల్లి గ్రామం మరియు మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. తప్ప భీముడు(35) తండ్రి బాల చంద్రయ్య. ఉదయం తన పొలంలో పంటకు నీళ్లు పెట్టేందుకు ఎప్పటిలాగే పొలానికి నీళ్ల పెట్టడా



నికి వెళ్లిన భీముడు, కరెంటు లేకపోయేసరికి పొలంలో ఉన్న నియాంత్రిక యొక్క సెక్షన్ పీస్‌ను వేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతిని యొక్క అన్న బాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం మక్తల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాల్ మెటల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ఎస్సీ కాలనీలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కమిషనర్ నాగరాజు ,సీఐ రత్నం ,ఎస్సై నరేందర్, మున్సిపల్, పంచాయతీరాజ్ ఏఈలు,బి ఎల్ ఓ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపిద్దాం

మదనాపురం : దేవరకద్ర శాసనసభ్యులుగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపిద్దామని బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు వడ్డే రాములు తెలిపారు. మదనాపురం మండలంలోని రామన్‌పాడ్, తిర్మలాయ పల్లె గ్రామాల్లో మంగళవారం నాడు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని లబ్ధిదారులకు వివరించి పూర్తిస్థాయి సంక్షేమం కోసం మళ్ళీ ఆలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కురుమూర్తి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,మాజీ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం

రేవల్లి : మండలంలోని నూతనగా మంగళవారం ధర్మసమాజ్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్రంలో పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో పాల్గొన్న రామకృష్ణ మహారాజ్ ఉదయం పార్టీ ఆఫీస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎల్లా స్వామి మరియు మండల అధ్యక్షుడు చిన్న రాములు, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, బి.ఎల్లస్వామి, కృష్ణ, రమేష్, తరుణ్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు ధర్మ సమాజ్ పార్టీ వాళ్లు గడపగడపకు తిరుగుతూ వారి పార్టీ యొక్క బలగం, బలని ఓటర్లకు చెప్పుతూ, వనపర్తి నియోజకవర్గం తమ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా " బంకల ఎల్లయ్య " నిలబడడం జరిగిందని, తమ గుర్తు (టార్చిలైట్)కు ఓటు వేయాలని ప్రచారం చేయడం ప్రారంభించారు.

కాంగ్రెస్ అభ్యర్థికి సన్మానం

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో మంగళవారం మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అమరచింతకు రావడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కల్లుగీత చైర్మన్ నాగరాజు గౌడ్, జిల్లా కార్యదర్శి అయూభ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేంద ర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

వీపనగండ్ల : మండల కేంద్రంలో 11గంటలకు బిఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కమలేశ్వర్ రావు, జడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతున్నట్లు మండలంలోని ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

తండాల అభివృద్ధికి ఉద్యమించండి

• జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్య నాయక్

నవతెలంగాణ-పానగల్

గిరిజన సంస్కృతిని కాపాడాలని, తండాను సమగ్రంగా అభివృద్ధి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నవంబర్ 21న తండాలో తుల్జా భవాని పండగ కోసం సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ కార్యాలయం పూజ నిర్వహించి అవుగాన సదస్సు లో సంస్కృతిని కాపాడాలని కోరుతూ గిరిజనులు తమ దుస్తులను ధరించి గ్రామాలు ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ దగ్గర సభ నిర్వహించారు. జరిగిన సంస్కృతి కార్యక్రమంలో ఆటపాట పాట గిరిజన నృత్యం నిర్వహించారు. అందర్నీ ఆకట్టుకున్నది అక్కడ జరిగిన సభను ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ గ్రామ సర్పంచ్ శాంతమ్మ మాట్లాడారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సోమనాథ్ నాయక్ మాజీ ఎంపీటీసీ సభ్యులు బాలునాయక్ గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబు నాయక్ ఆర్ బాలు నాయక్ సింగల్ విండో డైరెక్టర్ బిలియన్ నాయక్ గిరిజన సంఘం జిల్లా సాయి కార్యదర్శి చిట్టెమ్మ నీలమ్మ వి సోములా నాయక్, కిషన్ నాయక్ శివయ్య నాయక్ రాజు నాయక్ బాబు నాయక్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సోమనాథ్ నాయక్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

• కలెక్టర్ కోయ శ్రీహర్ష



నారాయణపేటటౌన్ : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేటజిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్‌-ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం అధికారులతో నిర్నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 3 నుంచి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా, రాజకీయ పార్టీలు నిబంధనలు ఉల్లంఘించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశ ెట్టిం దన్నారు. ఈ యాప్ ద్వారా ప్రతి పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లం ఘన కార్యక్రమాలను ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, తదితర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దుష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు, విడియోలను సీ విజిల్ యాప్లో అప్‌లోడ్ చేస్తే ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారన్నారు. మండల కేంద్రాలలో రహదారులలో కాకుండా గ్రామాలలో సైతం తనిఖీలు నిర్వహిం చాల న్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ప్రతిదీ వీడియో కవరేజ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సీ విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎసీ రాజేందర్ గౌడ్, పీఆర్ ఈఈ నరేందర్, కన్యాకుమారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం పర్యవేక్షించాలి..

ఎస్ఎస్టీ బృందంలో ఉండే ప్రతీ వాహనానికి జీపీఅర్ఎస్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టి లో ఉంచుకొని జిల్లా లో ఎస్ ఎస్ టి (స్టాట టిక్ సర్వైలైన్ టీం) , ఎఫ్ ఎస్ టి(ఫ్లాయింగ్ స్వాడ్ టీం) ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) బృందాలు జిల్లా పరిధిలో నిరంతరం తిరుగుతుంటాయని, వాటి పరిశీలన నిమిత్తం వాహనాలలో జీపీఆర్ఎస్‌లను ఏర్పాటు చేసి కలెక్టరేట్ కంట్రోల్ రూంలో ఆన్లైన్ ద్వారా పరిశీలించి సి విజిల్స్ యాప్‌లో, టోల్ ఫ్రీ నెంబర్ 1950లలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మద్యం, డబ్బు తదితర వస్తువుల పంపిణీ చేస్తున్న సమయంలో ప్రజలు సి విజిల్స్ యాప్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే వెంటనే దగ్గరలో ఉన్న బృందాలు పరిశీలించి కంట్రోల్ రూం లో ఉన్న సిబ్బంది వెంటనే అప్రమతం చేసి 100 నిమిషాలలో ఆ ప్రదేశానికి చేరుకొనేటట్లు ఉపయోగ పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్‌డీసీ రాజేశ్వర్‌గౌడ్, నరేష్, కంట్రోల్ రూం సిబ్బంది పాల్గొన్నారు.

తృటిలో తప్పిన.. రైలు ప్రమాదం

క్రిష్ణా : నారాయణపేట జిల్లా క్రిష్ణా మండలంలో కృష్ణా రైల్వే జంక్షన్ సమీపంలో రైలు ప్రమాదం తృటిలో తప్పి వందలాది మంది ప్రాణాలు నిలబడ్డాయి, లోక పైలట్ అప్రమత్తతో ఓ దుర్ఘటన జరగకుండా కాపాడింది, మంగళవారం కాచిగూడ నుంచి రాయిచూర్‌కు వెళ్తున్న డెమో ప్యాసింజర్ రైలుకు ఈ ప్రమాదం తప్పింది. దాదాపు 3:40 గంటల ప్రాంతంలో దేవరకద్ర, కృష్ణ క్రొత్త రైల్వే లైన్ నుంచి పాత రైల్వే లైన్ లోకి వెళుతున్న సమయంలో జంక్షన్ పాయింట్లు రైల్వే పట్టాల లైన్ విరిగిపోయింది. దీంతో ఒకేసారి రైలు షేక్ అవడంతో గమనించిన లోకో పైలట్ చాకచక్యంగ రైలును ఆపాడు. అప్పటికే ఇంజిన్ సహా బోగీలు విరిగిన పట్టా మీదుగా వెళ్లిపోయాయి.. అయితే ఎలాంటి ప్రమాదం జరగకుండా రైలును ఆపేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ మరమ్మతుల పనులు చేపట్టారు, ప్రయాణికులు లోకో పైలటును అభినందించారు అతని చాకచక్యాన్ని ప్రశంసించారు, ఈ ఘటనపై నివే దికను ఉన్నతాధికారులకు పంపు తామని కృష్ణా రైల్వే అధికారులు తెలిపారు. కృష్ణా రైల్వే స్టేషన్ మాస్టర్ శశికాంత్, రైల్వే పోలీస్ సతీష్ కుమార్, రైల్వే సిబ్బందులు ఉన్నారు.





పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి : కలెక్టర్

జోగులాంబ గద్వాల : ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఈవీఎం యంత్రాల పనితీరు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఆలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తా ఏకశిలా పాటశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పీ.ఓ , ఏ.పీ.ఓ లు పోలింగ్ బూత్‌లలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహన పెంచుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలపై స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధులకు సంబంధించిన నిబంధనలతో కూడిన పూర్తి మెటీరియల్‌ను అందించడం జరిగిందని, జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ ను ఉదయం ఆరు గంటలకు చేపట్టాలని సూచించారు. ఆ తరువాత తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని, జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా పారదర్శకంగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ లను సీల్ చేయడం, ఈ.వీ.



ఎం.లు, వీవీ ప్యాట్‌ల వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, ఆర్‌డీఓ చంద్రకళ, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

వివిధ విభాగాలకు పోస్టల్ బ్యాలెట్

• కలెక్టర్ పీ.ఉదయ్ కుమార్

కందనూలు : అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ విభాగాలకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. ఎయిర్ పోర్ట్, రైల్వే, భారత ఆహార సంస్థ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, వైద్య కుటుంబ, సంక్షేమం, రవాణా, పౌర సరాఫరాలు, బీఎస్ఎన్ఎల్, మీడియా, అగ్నిమాపక విభాగాలలో విధులలో నిమగ్నమై ఓటు హక్కును వినియోగించుకోలేని వారు మాత్రమే దరఖాస్తు ఫారం, 12 (డి)లో తమ పూర్తి వివరాలతో సంబందిత రిటర్నింగ్ అధికారులకు నవంబర్ 3 నుంచి 7లోగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారుల నుంచి పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా డైన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం రిటర్నింగ్ అధికారులు absentee list లను తయారు చేస్తారని, దరఖా స్తులోని



వివరాలను ఎల క్టోరల్ రోల్‌లోని వివరాలతో సరిపోల్చిన తర్వాత అర్హత గల ఓటర్ల లిస్టులను తయారు చేసి వారికి పోస్టల్ బ్యాలట్ పత్రాలను అందజే స్తారాన్నరు. తదుపరి రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ వోటింగ్ సెంటర్ (పివిసి)లలో ఓటు వేయవలసి ఉంటుందన్నారు. ఓటింగ్ కేంద్రాలు, సమయ వివరాలు దరఖాస్తులలోని మొబైల్ నెంబర్లకు లేదా బూత్ లెవల్ అధికారుల ద్వారా తెలియ చేస్తామన్నారు. ఈ ప్రక్రియ నిర్వహిం చేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక నోడల్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారితో పాటు గజిట్ అధికారిని నియమిస్తున్నామని వివ రించారు. జిల్లా కేంద్రంలో జిల్లా పోస్టల్ బ్యాలెట్ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి పత్యా నాయక్ ఆధ్వర్యంలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ జరగనున్నట్లు తెలిపారు.

రూ.11 లక్షల నగదు సీజ్

క్రిష్ణా : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పోలీసుల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర సరిహద్దు ఉన్న చేగుంట చెక్ పోస్ట్ వద్ద కర్ణాటక చెందిన రాజశేఖర్ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.11 లక్షల నగదును తరలిస్తుండగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడినట్లు కృష్ణ ఎస్సై విజయభాస్కర్ తెలిపారు. ఈ నగదు మొత్తాన్ని నారాయణపేట జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్ లాల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.





అమరుల త్యాగాలు చిరస్మరణీయం : ఎస్పీ

నారాయణపేటటౌన్ : పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరులైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబాలకు పోలీస్ శాఖ తరుపున సంతాపం ప్రకటించారు. పోలీసు అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్ కోసం సంఘ విద్రోహ శక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివన్నారు. రక్తదాన శిబిరంలో పోలీసులతో పాటు, యువకులు మొత్తం 21 యూనిట్లు రక్త దానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసిన పోలీసులను, యువకులను ఎస్పీ అభినందించి వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కే సత్యనారా యణ, వెంకటేశ్వర్ రావు, సీఐలు రవి బాబు, శ్రీ కాంత్ రెడ్డి, ఎస్సైలు విజయ్ కుమార్, శివ శంకర్, యువకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నిష్టతో పనిచేయాలి : కలెక్టర్

జోగులాంబగద్వాల : జాతీయ సమగ్రత, భద్రతను కాపాడుతూ, సత్యనిష్టతో ఎన్నికల్లో సిబ్బంది పనిచేయాలని, సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సమీకృత కార్యాలయ సిబ్బందితో కలెక్టర్ వల్లూరు క్రాంతి జాతీయ సమైక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. మంగళవారం జిల్లా ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సమగ్రతను, సత్యనిష్టతో కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఐకమత్యంతో ఉంటూ ఎన్నికలను ప్రశా ంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో సిబ్బంది పాత్ర కీలకం అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి రిట ర్నింగ్ ఆఫీసర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల పోలింగ్ నిర్వహణపై శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ సమయంలోనే జాయినింగ్ లెటర్ తోపాటు పోస్టల్ బ్యాలెట్ (దరఖాస్తు ఫారం 12) పత్రం అందజేయ బడుతుందని తెలిపారు. ఓటర్ జాబితాలో తమ ఓటును చెక్ చేసుకోవాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఓటు లేకపోతే



ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడానికి చివరి అవకాశం ఉందన్నారు.అదనపుకలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివా సులు, అదనపు కలెక్టం్(లోకల్ బాడీస్) అపూర్వ చౌహాన్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు కృషి చేయాలి ..

వనపర్తి : ప్రతి భారత పౌరుడు దేశ సమగ్రత, సౌబాతృత్వం కోసం కృషి చేస్తామనే సంకల్పంతో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ బునాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించి సందేశం ఇచ్చారు. జిల్లా ప్రజలు, అధికారులకు జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అఖండ భారతాన్ని ఏర్పాటు చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన సేవలను స్మరిస్తూ ఏటా అక్టోబర్ 31న పటేల్ జన్మదినోత్సవం రోజున జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఏక్తా, శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వంతో రాజ్యాంగం అమలులోకి వచ్చి రాష్ట్రాలలో జిల్లాలలో రాజ్యాంగ పరమైన పాలన కొనసాగుతుందని అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగులతో ఇంగ్లిష్, హిందీ భాషలో ప్రతిజ్ఞ చేయించారు.భారత ప్రజాస్వామ్యంలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి అధికారి, ప్రతి పౌరుడు నిస్వార్థంగా కృషి చేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

